క్లుప్తంగా

విద్యార్థినికి అభినందన


విద్యార్థినిని అభినందిస్తున్న ఎస్‌ఓ తులసీప్రియ

విడపనకల్లు: మాళాపురం కేజీబీవీ విద్యార్థిని వెంకటలక్ష్మి బాలికల బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచారు. ఈనెల 9 నుంచి 14 వరకు జిల్లా స్థాయి ఇంటర్ జూనియర్ విభాగంలో బ్యాడ్మింటన్ పోటీల్లో పాఠశాల తరపున వెంకటలక్ష్మి పాల్గొని, ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యిందని ఎస్‌ఓ తులసీప్రియ సోమవారం తెలిపారు. విద్యార్థినిని పాఠశాలలో అభినందించారు. పీఈటీ రుద్రమ్మ, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు


విద్యార్థులకు బహుమతులు అందించిన దృశ్యం

ఉరవకొండ: హిందీ భాష ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదినారాయణ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. హిందీ విభాగ ధిపతి కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మస్తానప్ప మాట్లాడారు. ఎక్కువగా మాట్లాడే భాషల్లో హిందీ మూడో స్థానంలో ఉందన్నారు. హిందీ దివస్‌ను పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరమేష్, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ రైతుకు సన్మానం


రైతు భాస్కర్ రెడ్డిని సన్మానిస్తున్న సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

కూడేరు: కలకల్లకు చెందిన రైతు చిలుకూరి భాస్కర్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉత్తమ రైతుగా ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాదులో 25 జిల్లాల్లోని ఉత్తమ రైతులను సన్మానించారు. భాస్కర్‌రెడ్డి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఏపీ, తెలంగాణా రాష్ట్రాల్లో తెలుగు రైతుల ఐక్యత, బత్తాయి రైతు వేదిక పేరుతో ఏర్పాటు చేసిన గ్రూపుల్లో హార్టికల్చర్ పంటల సాగుపై సలహాలు, సూచనలు ఇచ్చారు. దీంతో భాస్కర్ రెడ్డిని సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారా యణ, ఐఏఎస్ అనుకూరి మురళి, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నాయక్ , మాజీ ఎమ్మెల్యే నరసింహులు, మాజీ వీసీ ప్రవీణ్ కుమార్ సన్మానించారు.

నరసప్ప సేవలు మరువలేనివి


నరసప్పకు నివాళులర్పిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: నరసప్ప సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సోమవారం కంబదూరు మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసప్ప వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యావిభాగం జనరల్ సెక్రెటరీ అశోక్, వైస్ ఎంపీపీ సోమశేఖర్, నాయకులు బీమేష్, జయరాములు, రామస్వామి, మల్లికార్జున, గోపి, ఆనంద్ రాజు, మల్లేష్, రాజు, క్రాంతి, విల్సన్ పాల్గొన్నారు.

చాపిరి అక్కమ్మ కళ్లు దానం



బ్రహ్మసముద్రం: మరణానంతరం నేత్రదానంతో మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించారు బ్రహ్మసముద్రం మండలం ముప్పలకుంట గ్రామానికి చెందిన చాపిరి అక్కమ్మ (95). వయోభారంతో ఆదివారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. అవయవ దానంపై అవగాహన కలిగి ఉన్న కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సంస్థను సంప్రదించి సోమవారం ఉదయం తమ నివాసంలో నేత్రదానం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు జగదీష్, జనార్దన్, హరికృష్ణ, మల్లికార్జున, బ్రహ్మయ్యను గ్రామస్తులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించండి


ఉరవకొండలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఉరవకొండ: విద్యుత్‌శాఖలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో సోమ వారం ధర్నా చేశారు. ఎల్ఐలు నబీర సూల్, శ్రీనివాసులు, రమేష్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పూర్తి వైద్య ఖర్చులు భరించి, ఫిబ్రవరి 1999 నుంచి ఆగస్టు 2004 మధ్య ఉద్యోగంలో చేరిన వారికి ఐపీఎఫ్ నుంచి బీపీఎఫ్‌ను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలన్నారు. జేఏఓ విజయ్‌కుమార్, బాలాజీ, యూడీసీ ఉమాశంకర్, రిహానా, జేఎల్ఎం హఫీజ్, శర్మాస్‌వలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం.. సురక్షితమేనా ?

కొరవడిన బస్సుల భద్రత

- కండీషన్‌లేని, డొక్కు బస్సులే దిక్కు
- సాంకేతిక లోపంతో నిలిచిపోతున్న ఆర్టీసీ బస్సులు
- నూతన బస్సుల ఊసెత్తని ప్రభుత్వం


బెళుగుప్ప - నక్కలపల్లి గ్రామాల మధ్య బోల్తా పడిన ఆర్టీసీ బస్సు


ఉరవకొండ- గుంతకల్లు మధ్య తట్రకల్లు వద్ద సాంకేతిక లోపంతో ఆగిన ఆర్టీసీ బస్సు

ఆర్టీసీ బస్సుల నిర్వహణను కూటమి సర్కారు గాలికొదిలేసింది. డిపోకే పరిమితం కావాల్సిన బస్సులకు పైన మెరుగులు దిద్ది పరుగులు పెట్టిస్తోంది. ప్రయాణం భద్రమేనని భరోసాతో బస్సెక్కిన ప్రయాణికులను ప్రమాదాల బారిన పడేస్తున్నారు. పల్లె వెలుగుతో పాటు కొన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోనూ సౌకర్యాలు కొరవడ్డాయి. కొత్త బస్సులు కొనాల్సిన ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదు. గొప్పగా చెప్పుకుంటున్న స్త్రీశక్తి పథకానికి డొక్కు బస్సులే దిక్కయ్యాయి. చాలా బస్సుల్లో కిటికీలు పగిలాయి. ఎక్కడబడితే అక్కడ మొరాయిస్తున్నాయి. ప్రయాణికులు చలికి వణికి పోవాల్సి వస్తోంది. బస్సుల గడువు పూర్తయినా విధిలేని స్థితిలో తిప్పుతున్నారు. దీంతో 'స్త్రీశక్తి' ప్రయాణం సురక్షితమేనా? అని మహిళలు సందేహంలో ఉన్నారు.

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ఆర్టీసీ డిపోల పరిధిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెక్స్, సూపర్ లగ్జరీ, హైటెక్ బస్సులు సుమారు 179 ఉన్నాయి. అధికభాగం పల్లె వెలుగు బస్సులు దెబ్బతిన్నాయి. దీంతో ఎక్కబడితే అక్కడ మరమ్మతులకు గురై ఆగిపోతున్నాయి. డ్రైవర్లు, కండక్టర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు సొంత నియోజకవర్గం, పొరుగునే ఉన్న డిపోల్లో కండీషన్‌లేని బస్సులు ఎక్కువగా ఉన్నాయి.

అంతరాష్ట్ర సర్వీస్‌లపై వీడని సందిగ్ధత..

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలు కర్ణాటక సరిహద్దుకు ఆనుకొని ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు నిత్యం ఏదో పనిపై సరిహద్దు రాష్ట్రానికి వెళ్లి వస్తుంటారు. అయితే స్త్రీ శక్తి పథకం కేవలం ఏపీకి మాత్రమే పరిమితం కావడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం బళ్లారి వరకైనా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇటీవల ఆర్టీసీ యండీ జిల్లాలో పర్యటించిన సందర్భంలో ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల నాయకులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నేటికీ స్పందన లేదు.

ఇలా అయితే..ప్రయాణమెలా?

- రాయదుర్గం నుంచి బెళుగుప్ప మీదుగా అనంతపురానికి బయల్దేరిన ఆర్టీసీ బస్సు నక్కలపల్లి సమీపంలో రెండు రోజుల క్రితం బోల్తా పడింది. స్టీరింగ్ తిరగక కంట్రోల్ తప్పి, మలుపులో పల్టీకొట్టింది. బస్సులో 20 మంది ప్రయాణిస్తుండగా, ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేరారు. మిగిలిన వారు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.
- ఉరవకొండ- గుంతకల్లు ప్రధాన రహదారి మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సు ఉన్నట్టుండి సాంకేతిక లోపంతో తట్రకల్లు వద్ద ఆగిపోయింది. అనంతపురంలో నిర్వహించిన సీఎం చంద్రబాబు సభకు వెళ్లి తిరిగి వెళ్తుండగా, సాంకేతికలోపం తలెత్తింది. ఇలా ఈ రెండు చోట్లే కాదు..నిత్యం ఏదో ఓ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోతున్నాయి. కండీషన్‌లేని బస్సులతో 'స్త్రీశక్తి' పథకాన్ని ఎలా నడుపుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు.


బళ్లారి వరకు అనుమతించండి



కండీషనల్ లేని బస్సుల స్థానంలో కొత్త బస్సులు నడపాలి. కాలం చెల్లిన బస్సులతో ప్రయాణం సురక్షితం కాదు. బెళుగుప్ప మండలం వద్ద జరిగిన బస్సు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు మేల్కొనాలి. ముఖ్యంగా స్త్రీశక్తి పథకం కర్ణాటక రాష్ట్రం బళ్లారి వరకు అనుమతించాలి.

– శారద, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు, రాయదుర్గం

కొత్త బస్సులు కొనుగోలు చేయాలి



ఆర్టీసీ అంటేనే ప్రయాణికులకు నమ్మకం. అలాంటిది డొక్కు బస్సులు, కాలం చెల్లిన బస్సులను రోడ్డెక్కించి ప్రజల ప్రాణాలమీదికి తేవొద్దు. బెళుగుప్ప మండలం నక్కలపల్లి వద్ద జరిగిన ఘోర ప్రమాదం తలిస్తేనే భయమేస్తోంది. కర్ణాటక రాష్ట్రం బళ్లారి వరకు స్త్రీశక్తి పథకం వర్తించేలా కృషి చేయాలి. మహిళలకు ఇబ్బందుల్లేకుండా బస్సులు నడపాలి. కొత్త బస్సులు కొనుగోలు చేయడంలో కూటమి సర్కార్ నిర్లక్ష్యం చూపడం సరికాదు.

– మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాయదుర్గం

నేడు 'బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారంటీ'

కణేకల్లు: మాల్యంలో మంగళవారం 'బాబూ ష్యూరిటీ... మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు తప్పక హాజరుకావాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్‌కుమార్

కళ్యాణదుర్గం: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్‌కుమార్ సూచించారు. సోమవారం ఇందిరమ్మ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో యూనిట్‌లో పని చేస్తున్న వైద్య సిబ్బందితో కలిసి సమీక్ష నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ ప్రతి హెల్త్ అసిస్టెంట్ జ్వరం వచ్చిన వారికి రక్తపరీక్షలు చేయాలన్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, ముద్దినాయనపల్లి, బెళుగుప్ప, శ్రీరంగాపురం పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకా తప్పనిసరి

కళ్యాణదుర్గం రూరల్: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకా తప్పనిసరిగా వేసుకోవాలని ఏడీఏ శ్రీనివాసులు గుప్త సూచించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలోని బోరంపల్లి, బెలుగుప్ప మండల పరధిలోని నరసాపురంలో గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకా వేశారు. మున్సిపాలిటీ పరిధిలో 98, బోరంపల్లి 125, నరసాపురం 172 పశువులకు టీకా వేశారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకా అక్టోబర్ 15వ తేదీ వరకు ప్రతి గ్రామంలోకొనసాగుతుందన్నారు.

రాయదుర్గంటౌన్: పాడి పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకా వేయించాలని పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మల్కాపురం, 74 ఉడేగోళం గ్రామం, ఆవులదట్ల గ్రామాల్లో దాదాపు 252 పశువులకు టీకా వేశారు.

కూడేరు: పశువులకు టీకా వేయడం వల్ల గాలికుంటు వ్యాధి నివారించొచ్చని పశు వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కూడేరులో గాలికుంటు వ్యాధి నివారణ టీకా పోస్టర్లను డీటీ ఉదయ్ భాస్కర్, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఏఓ విజయకుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు.

ప్రజా సంక్షేమం పట్టని ప్రభుత్వం


నాగలాపురంలో కూటమి మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


రాయదుర్గంలో కూటమి మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

రాయదుర్గంటౌన్: ప్రజా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణంలోని 31, 32 వార్డులో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు «బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ» రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి చంద్రబాబు అబద్ధపు హామీలు, పథకాల అమలులో మోసాలను ఇంటింటా వివరించారు. నాయకులు మాట్లాడుతూ జగనన్న సీఎంగా ఉండగా పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏ ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో 31వ వార్డు ఇన్‌చార్జ్ తాడూరు కృష్ణమూర్తి, కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీలక్ష్మీ, శివపుత్ర, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, వార్డు ఇన్‌చార్జ్‌లు అరవా శివప్ప, గౌని శ్రీరామిరెడ్డి, బషీర్ అహ్మద్, రామాంజనేయులు, దివాకర్, యూత్ అధ్యక్షుడు అరవింద్ బాబు, కొలిమి ఆనంద్, తిప్పేస్వామి, జలంధర్‌రెడ్డి, ప్రవీణ్, అల్తాఫ్, రాజు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకోవడం విడ్డూరం

డి.హీరేహాళ్(బొమ్మనహాళ్): ప్రజలను మోసం చేసి, అన్ని హామీలూ అమలు చేశామని కూటమి నేతలు సంబరాలు చేసుకోవడం విడ్డూరమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బోదరాజునాయక్ అన్నారు. సోమవారం రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం, తిమ్మలాపురం, చెర్లోపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కూటమి నయవంచన పాలనపై వివరించారు. నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత గ్యాస్ పథకం అమలు కాలేదన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకునేవారు లేరన్నారు. రైతులకు యూరియా లేక అల్లాడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదన్నారు. కార్యక్రమంలో బోదరాజునాయక్, జిల్లా కమిటీ అధ్యక్షులు సదీప్‌గౌడ్, తాలుకా బూత్ కమిటీ అధ్యక్షుడు అంజినరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కురుబ హనుమంతరెడ్డి, మండల విభాగ కమిటీ సభ్యులు గోవిందు, ఆనంద్, జయరామ్, రవి, వన్నూరుస్వామి, సర్పంచ్‌లు చెర్లోపల్లి పరమేశ్వర, మడేనహాళ్లి ఆంజనేయ, నాయకులు శ్రీధర్, కురుబ బసి, జగనాథ్, వన్నూరుస్వామి, పాండు, జంబన్న, రామాంజిని, హరిజన ఎర్రిస్వామి, హరిజన శ్రీరాములు, హరిజన తిప్పేస్వామి, బలిజ రామాంజనేయులు, తిప్పయ్య, కురుబ బసన్న, వన్నూరుస్వామి, తిమ్మప్ప, తిప్పేస్వామి, పులకుర్తి హనుమంతరెడ్డి, గోడిసెలపల్లి ఈశ్వరరెడ్డి, గోడిసెలపల్లి తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరికీ యూరియా అందిస్తాం

బొమ్మనహాళ్: ప్రతి రైతుకూ యూరియా అందిస్తామని ఏడీఏ పద్మజ తెలిపారు. సోమ వారం శ్రీధరఘట్ట సొసైటీ పరిధిలో ఉప్పరహాళ్ గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రాన్ని ఏడీఏ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు వివరాలు సేకరించి ఆన్‌లైన్ మిషన్, రిజిస్టర్‌లో నమోదు చేసి యూరియా అందించాలన్నారు. ఏఓ సాయికుమార్, సొసైటీ చైర్మన్ ఎర్రిస్వామి, సీఈఓలు నాగరాజు, హనుమంతు పాల్గొన్నారు.

యూరియా సరఫరా చేయాలని ధర్నా


ఉరవకొండలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ: రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సీపీఎం నాయకులు మధు, కృష్ణమూర్తి, రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నా రు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో యూరియా కోసం రైతులు బారులు తీరినా పట్టించుకోలేదన్నారు. అనంతరం తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఏఓ రామకృష్ణుడుకు వినతిపత్రం అందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: ఉత్తమ అవార్డు గ్రహీతలు హెచ్ఎం రఘురామ్, సూరిబాబు, యు.శ్రీనివాసులును యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సన్మా నించారు. పీఎస్ హెచ్ఎం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎంసీ చైర్మెన్ అశోక్, సుదర్శనరెడ్డి, గోపాల్, నారాయణస్వామి, హనుమంతరాయుడు, యూటీఎఫ్ నాయకులు శ్యామ్‌సుందర్, వెంకటేశులు, సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆకుల పవన్‌కుమార్‌ను ఎంఈఓ మల్లికార్జున, హెచ్ఎం ఆదిశేషయ్య ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, హెచ్ఎం నాగేంద్రకుమార్, సీఆర్పీ అమరేష్ ఉపాధ్యాయులు సుధీర్‌కుమార్, నాగరాజు, శంకర్‌రెడ్డి, శ్రీదేవి, రషీదా బేగం, కృష్ణవేణి, శ్రీవాణి, హిమబిందు, సునీత, షబానాబేగం, నాగభూషణం పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం


మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి

కళ్యాణదుర్గం: పెన్షనర్ల సమస్యలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి అన్నారు. సోమవారం స్థానిక పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్లు మరణించిన సందర్భంలో మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం చెల్లించే మొత్తాన్ని మూడు నెలలు అయినా చెల్లించలేదన్నారు. కమ్యూటేషన్ రెస్టోరేషన్ కాలాన్ని 11 ఏళ్ల మూడు నెలలకు పరిమితం కావాలన్నారు. ఈ విషయంపై ఈనెల 13న ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు అందజేసిందన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 60 నెలల కరువు భృతి బకాయి, పీఆర్‌సీ బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వన్నూరుస్వామి, మారెన్న, ఇస్మాయిల్, అంపన్న, భగవాన్ దాస్, కృష్ణంరాజు, గంగప్ప, నరసింహులు, బసన్న పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి


పోస్టర్లు విడుదల చేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కూడేరు: నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని రెడ్డిపల్లి వద్ద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు మల్లేశ్వరి, శశికళ, కిశోర్ రెడ్డి తెలిపారు. కార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వశక్తి రైతు సంఘం ద్వారా ముద్దలాపురం, కొర్రకోడు , జల్లిపల్లి గ్రామాల్లో ఎన్ఎంఈఓ పథకం కింద టీసీజీఎస్-1694 రకం వేరుశనగ సాగు చేయించారు. సోమవారం ఆయా గ్రామాల్లోని రైతులకు శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్తలు మల్లేశ్వరి, శశికళ, కిశోర్ రెడ్డి హాజరై మాట్లాడారు. భూసార పరీక్షలు చేయించుకునేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. ఎరువులను మోతాదుకు మించి వాడొద్దన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఎరువుల వాడకానికి సంబంధించి పోస్టర్లు విడుదల చేశారు. ఏఓ శుభకర్, కార్డ్ సంస్థ ప్రతినిధి నిర్మలా రెడ్డి, సిబ్బంది అమర్, భాస్కర్, కుళ్లాయప్ప, రైతులు పాల్గొన్నారు.

ఇంజినీర్ల చేతుల్లోనే దేశభవిష్యత్

ఉరవకొండ: ఉరవకొండ లయన్స్ క్లబ్ కార్యాలయంలోసోమవారం ఇంజినీర్స్‌డే నిర్వహించారు. పీఆర్ డీఈఈ మహ్మద్ రసూల్, విద్యుత్ శాఖ ఏఈఈ గురుమూర్తి, పీఆర్ ఏఈ రవీంద్ర, విశ్రాంత ఏఈ రవికుమార్, హెచ్చెల్సీ ఏఈ షర్ఫుద్దీన్‌ను సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ , సభ్యులు వేదమూర్తి, హర్షవర్దన్, గణేష్‌బాబు, ప్రభాకర్‌నాయుడు, ఎంసీ నాగభూషణం, కొమ్మసానిబాలచంద్ర, సత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్‌డే నిర్వహించారు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, పీఆర్ జేఈ విజయకృష్ణ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ రవిచంద్రరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళితుడి భూమిని ఆక్రమించేందుకు కుట్ర

కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం కృష్ణాపురానికి చెందిన దళితుడు ఆంజనేయులు భూమిని కొందరు కాజేయాలని చూస్తున్నారని ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు ఆర్డీఓ వసంతబాబుకు సోమవారం ఫిర్యాదు చేశారు. జేఏసీ నాయకులు చెలిమప్ప, మల్లిపల్లి మధు, సూగేపల్లి మల్లేశ్, మారుతి కోరారు. బెస్తరపల్లి పొలం సర్వే నం.64-2 లో రెండెకరాల భూమి ఉందని, రెండేళ్లుగా అదే గ్రామస్తులు ఆంజనేయులును బెదిరిస్తున్నారన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్‌లోని పలు గ్రామాల నుంచి 11 మంది అర్జీలు అందించారు.

దివ్యాంగులకు వరం ఆర్డీటీ

కూడేరు: దివ్యాంగులకు ఆర్డీటీ వరంలాంటిదని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన కూడేరులో డీటీ ఉదయ్ భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేయకపోవడం బాధాకరమన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

కళ్యాణదుర్గం రూరల్/ బెళుగుప్ప/ వజ్రకరూరు/బొమ్మనహాళ్/గుమ్మఘట్ట/ కూడేరు: ప్రభు త్వ మార్గదర్శకాలతో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్డీఓ వసంత్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్లతో ఆయన సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్నారు.

బెళుగుప్ప మండల కేంద్రంలో చౌకడిపోల వద్ద స్మార్ట్ రైస్ కార్డులు సోమవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, డీటీ మధుసూదన్, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, మల్లికార్జున, ధనుంజయ, శివయ్య, శివ,వీఆర్ఓ శ్రావణి పాల్గొన్నారు.

వజ్రకరూరు మండలానికి 15,716 స్మార్టు రేషన్ కార్డులు మంజూరయినట్లు తహసీల్దార్ నరేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్త్రీశక్తిభవ నంలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, వీఆర్వో భరత్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల వ్యాప్తంగా 18,117 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ మునివేలు తెలిపారు. సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓ మల్లికార్జున, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట మండలంలో 61,053 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రజాక్‌వలీ తెలిపారు. సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. డీటీ విజయలక్ష్మీ, వీఆర్వో వీరేష్ , సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ ఎక్కడైనా తీసుకోవచ్చు

స్మార్ట్ రేషన్ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందొచ్చని డీటీ , సీఎస్‌డీటీ శాంతకుమారి తెలిపారు. సోమవారం కూడేరులోని సచివాలయం -1 వద్ద రేషన్ స్మార్ట్ కార్డు మ్యాపింగ్ సచివాలయ ఉద్యోగులు, డీలర్లు ఏవిధంగా చేస్తారో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఏపీఓ పోలేరయ్య పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చండి

రాయదుర్గంటౌన్: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన వారం కార్యక్రమం ఐదోరోజుకు చేరుకుంది. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లను కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నాగరాజుకు అందజేశారు. ఏపీటీఎఫ్ నాయకులు అంజనేయులు, సునీల్, రామకృష్ణ, మల్లికార్జున, పాండు, సిద్దేశ్వర్, తిప్పేస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ వసంతబాబుకు వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్ర కార్యదర్శి గొనిపాతిరెడ్డి, ఏపీటీఎఫ్ కళ్యాణదుర్గం జోనల్ శాఖ అధ్యక్షుడు రాయల్ వెంకటేశులు, రాష్ట్ర కౌన్సిలర్ టి కృష్ణ, జీవో కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్, ఆరు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు కమ్మూరు విద్యార్థి


విద్యార్థి నందకిశోర్‌తో హెచ్ఎం, పీడీ

కూడేరు: కమ్మూరు జెడ్పీ హెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి నందకిశోర్ రాష్ట్ర స్థాయిలో జరిగే ఈత పోటీలకు ఎంపిక అయ్యాడు. జిల్లా కేంద్రంలోని అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈత పోటీలు జరిగాయి. ప్రతిభ కనబరిచిన నందకిశోర్‌ను హెచ్ఎం రవి శంకర్, పీడీ హిమబిందు సోమవారం అభినందించారు.

శ్మశానవాటికకు భూమి పరిశీలన

ఉరవకొండ: స్థానిక వెలిగొండ రస్తా వద్ద ఉన్న హిందూ శ్మశానవాటికకు అదనంగా మరో 21 ఎకరాల భూమి గుర్తించేందుకు పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్, పట్టణప్రముఖులు ఎంసీ నాగభూషణం, కొమ్మసాని బాలచంద్ర, విక్రమ్, చౌడప్ప, డాక్టర్ హర్షవర్దన్, బీరే బుషేంద్ర సోమవారం పరిశీలించారు.

ఏఎస్ఐలుగా ఇద్దరికి పదోన్నతి

కూడేరు: కూడేరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుళ్లుగా పని చేసే ఆర్. సంజీవులు, అశ్వర్థ నారాయణకు పదోన్నతి లభించింది. సోమవారం వారు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. వీరికి సీఐ రాజు, ఏఎస్ఐ రామానాయుడు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్‌పై శ్రద్ధ కనబరచాలి

బొమ్మనహాళ్: గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్‌తో నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. సోమవారం లింగదహాళ్‌లో ఉపాధి హామీ పథకం కింద జరిగిన అవెన్యూ ప్లాంటేషన్, సంపద తయారీ కేంద్రం షెడ్‌ను, పండ్ల తోటలను పరిశీలించారు.

ఆస్తిలో భాగమివ్వాలని డయల్ 100కు ఫిర్యాదు

వజ్రకరూరు: పెద్దల ఆస్తిలో భాగమివ్వకుండా కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధర్మపురికి చెందిన జె.ఆదినారాయణ సోమవారం డయల్ యువర్ 100కు ఫిర్యాదు చేశాడు. ఆదినారాయణ మాట్లాడుతూ ధర్మపురికి చెందిన తాను పిల్లల చదువు నిమిత్తం అనంతపురంలో ఉంటున్నానని, పెద్దల ఆస్తిలో భాగమివ్వడంలేదని తెలిపాడు. దీనిపై పోలీసులు ధర్మపురికి వెళ్లి విచారించారు.

గడేకల్లులో ఉచిత వైద్య శిబిరం


గడేకల్లులో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

విడపనకల్లు: గడేకల్లులో వైద్యులు జయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డీపీఓ డాక్టర్ నారాయణస్వామి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి, హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటా తిరిగి సర్వే చేశారు. ఎంపీహెచ్ఓ తిరుపాల్ నాయక్, సూపర్‌వైజర్ పద్మకుమారి, ఆరోగ్య కార్యకర్త శ్రీనివాసులు, లీలావతి, సుగుణ, ప్రమీల, ఫర్జాన, ఆశా వర్కర్లు, చిట్టెమ్మ, జానకి, బండెమ్మ పాల్గొన్నారు.